ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

**Bullet Edition**

మంగళవారం 19 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 2 pm


# ఇందిరాకు సీఎం నివాళి



హైదరాబాద్ : భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న దివంగత ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహా నేతకు నివాళులర్పించారు. ఉక్కు మహిళ ఇందిరా గాంధీ గారి జయంతి పురస్కరించుకుని నిర్వహించుకునే 'జాతీయ సమైక్యతా దినోత్సవం' సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

దశ-దిశ మార్చేందుకు

# వస్తున్నా

సీఎం రేవంత్‌రెడ్డి నేడు వరంగల్ లో పర్యటన



హైదరాబాద్: "తెలంగాణ చైతన్యపు రాజధాని.. కాళోజీ నుంచి పీవీ వరకు.. మహనీయులను తీర్చిదిద్దిన నేల.. స్వరాష్ట్ర సిద్ధాంతకర్త.. జయశంకర్ సార్‌కు జన్మనిచ్చిన గడ్డ.. హక్కుల కోసం వీరపోరాటం చేసిన సమ్మక్క - సారలమ్మలు నడయాడిన ప్రాంతం.. దోపిడీకి వ్యతిరేకంగా.. పిడికిలి బిగించిన చాకలి ఐలమ్మ యుద్ధ క్షేత్రం వరంగల్. వీరందరి స్ఫూర్తితో.. మనందరి భవిత కోసం వరంగల్ దశ-దిశ మార్చేందుకు నేడు వస్తున్నాను" అని రేవంత్ పేర్కొన్నారు.

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటనకు వెళ్లారు. ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల్లో పాల్గొనేందుకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ఆయన బయల్దేరి వెళ్లారు. ఈ నేపథ్యంలో 'ఎక్స్'లో ఆయన ఓ పోస్ట్ పెట్టారు.

ఇందిరాపై

# నెగెటివ్ సినిమాలు

ఉద్దేశ్యపూర్వకంగా కొందరు మేకర్స్ దేశ తొలి మహిళా ప్రధానిని నెగెటీవ్‌గా చూపిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. దేశాభిమానం లేనివారే ఇందిరా గాంధీపై విమర్శలు చేస్తున్నారని అన్నారు.

## ఇవి దేశాభిమానం లేనివారి విమర్శలు

## దేశ సమగ్రత కోసం మాజీ పీఎం ప్రాణ త్యాగం

## డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్: మాజీ ప్రధానిపై తప్పుడు ప్రచారం చేస్తూ దేశాన్ని విభజించి లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచస్థాయిలో భారత్‌ను నిలబెట్టడంతో దివంగత మాజీ ప్రధాని ఇందిరా పాత్ర కీలకపాత్ర పోషించారన్నారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలు విడిచారన్నారు. ఆమెపై నెగెటివ్‌గా సినిమాలు తీసే వారికి కౌంటర్ ఇచ్చారు.

దేశ సమగ్రతపై అవగాహన లేనివారు కావాలని సినిమాలు చేస్తున్నారని మండిపడ్డారు. గతం గురించి తెలియని వారు ఇందిరా చరిత్రను వక్రీకరిస్తున్నారని చెప్పారు. గతం గురించి తెలిసినవారు ఆమెకు చేతులు ఎత్తి నమస్కరిస్తారని తెలిపారు. బీజేపీ నేతలు ఊహల్లో బతుకుతున్నారని విమర్శించారు. దేశాన్ని విభజించి రాజకీయంగా లబ్ధి పొందే కుట్రపన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ చెప్పిన ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పేదల అకౌంట్లలో రూ. 15 వేలు వేస్తామని మోసం చేశారన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తాము మహిళలకు పథకాలు అందిస్తున్నామన్నారు. అధికారంలోకి రాగానే మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. బలహీన వర్గాల కోసమే సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్నామని తెలిపారు. యావత్ భారత దేశం తెలంగాణ వైపు చూస్తున్నదని వెల్లడించారు. అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు సమానంగా అందాలనేది సర్వే ఉద్దేశమన్నారు.



# మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డికి ఊరట

## ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని హైకోర్టు ఆదేశం

హైదరాబాద్: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట కలిగింది. చర్లపల్లి జైలులో నరేందర్‌రెడ్డికి ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలన్న పిటిషన్‌పై విచారణ చేపట్టింది. తోటి ఖైదీలతో కాకుండా పట్నం నరేంద్‌రెడ్డికి ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని ఆదేశించింది. అలాగే ఇంటి భోజనానికి అనుమతించాలని కూడా హైకోర్టు చెప్పింది.

యోగి బుల్డోజర్ కు.. రేవంత్ బుల్డోజర్ కు

# చాలా తేడా?

పాతబస్తీలో ఒక్క బిల్డింగ్ కూలగొట్టే దమ్ముందా? అని సవాల్

కాళ్లు విరగ్గొడతామని ఓవైసీ అంటున్నారు?

కేటీఆర్ అరెస్టు కు గవర్నర్ పర్మిషన్ ఎందుకు..

ఎంపీ అర్వింద్

హైదరాబాద్ : బీజేపీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. యోగి బుల్డోజర్.. రేవంత్ బుల్డోజర్ చాలా తేడా ఉందన్నారు. పాతబస్తీలో ఒక్క బిల్డింగ్ ను కూలగొట్టే ధైర్యముందా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పాతబస్తీకి వస్తే కాళ్లు విరగ్గొడతానని ఓవైసీ హెచ్చరిస్తున్నారన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయడానికి గవర్నర్ పర్మిషన్ ఎందుకు అని అన్నారు. కావాలనే రియల్ ఎస్టేట్ ను రేవంత్ దెబ్బతీస్తున్నారన్నారు.





నాలుగు రోజులు

# గడువివ్వండి

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ

వాట్సాప్ ద్వారా ఒంగోలు పోలీసులకు సమాచారం

**హైదరాబాద్ :** విచారణకు హాజరయ్యేందుకు నాలుగు రోజులు గడువు కోరారు దర్శకుడు రాంగోపాల్ వర్మ. ఈ మేరకు ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ కు వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చారు. విచారణకు హాజరు కావాలని ఈనెల 19వ తేదీన 41 –ఏ నోటీసులు ఇచ్చారు. అయితే కేసు కొట్టివేయాలని హైకోర్టును వర్మ ఆశ్రయించారు. ఈ పిటిషన్ న్యాయస్థానం కొట్టి వేయడంతో ఆయన తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంది. తాజాగా మరో నాలుగు రోజులు గడువు కావాలని కోరారు. వ్యూహం సినిమా సమయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ పై నెగెటివ్ గా పోస్టులు పెట్టారని ఇటీవల ఒంగోలు పోలీసులు.. దర్శకుడు రాంగోపాల్ వర్మకు నోటీసులు ఇచ్చి ఈరోజు విచారణకు హాజరు కావాలన్నారు.



# రాష్ట్రపతిని కలిసేందుకు లగచర్ల బాధితుల ప్రయత్నం

## ఢిల్లీలోనే ఉన్నారు

## ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, మహిళ, మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదులు



న్యూఢిల్లీ : వికారాబాద్ జిల్లాకు చెందిన లగచర్ల బాధితులు ఇంకా ఢిల్లీలోనే ఉన్నారు. రాష్ట్రపతిని కలిసేందుకు యత్నిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి కార్యాలయానికి సమాచారం ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు, బాధితుల తరఫున ద్రౌపతి ముర్ము అపాయింట్మెంట్ కోరారు. రాష్ట్రపతికి గోడు చెప్పుకునేందుకు ఢిల్లీలోనే ఉంటామన్నారు. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ మహిళ, మానవ హక్కుల జాతీయ కమిషన్ను కలిసిన బాధితులు రాష్ట్రప్రభుత్వంపై బలవంతపు భూ సేకరణ దాడులు, అక్రమ అరెస్టులపై ఫిర్యాదు చేశారు.